ChimataMusic.com

# కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నది..

**చిత్రం: కూలీ నెం. 1 (1991)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

కొత్త కొత్తగా వున్నది.. స్వర్గమిక్కడే అన్నది..

కోటి తారలే.. పూల ఏరులై..

కోటి తారలే పూల ఏరులై..

నేల చేరగానే!!

కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నదీ!!

**చరణం 1:**

నా కన్ను ముద్దాడితే.. కన్నె కులుకాయె కనకాంబరం..

నా చెంప సంపెంగలో.. కెంపు రంగాయె తొలి సంబరం..

ఎన్ని పొంగులో కుమారి కొంగులో..

ఎన్ని రంగులో సుమాల వాగులో!!

ఎన్ని పొంగులో కుమారి కొంగులో..

ఎన్ని రంగులో సుమాల వాగులో!!

ఉద్యోగమిప్పించవా.. నోకు ఉద్యాన వనమాలిగా..

జీతమీయగా లేత వన్నెలే చెల్లించుకోనా!!

కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నది

కోటి తారలే.. పూల ఏరులై..

కోటి తారలే పూల ఏరులై..

నేల చేరగానే!!

కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నది!!

<u>చరణం 2:</u>

నీ నవ్వు ముద్దాడితే మల్లెపువ్వాయె నా యవ్వనం..

నాజూకు మందారమే ముళ్ళ రోజాగ మారే క్షణం..

మొగలి పరిమళం మొగాడి కౌగిలి..

మగువ పరవశం సుఖాల లోగిలి!!

మొగలి పరిమళం మొగాడి కౌగిలి..

మగువ పరవశం సుఖాల లోగిలి!!

కండల్లొ వైశాఖమా.. కైపు ఎండల్లొ కరిగించుమా

తీగమల్లికి.. నరాల పందిరి.. అందించుకోనా!!

కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నది

కోటి తారలే.. పూల ఏరులై..

కోటి తారలే పూల ఏరులై..

నేల చేరగానే!!

**కొత్త కొత్తగా ఉన్నది.. స్వర్గమిక్కడే అన్నదీ!!**